


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 04-01-2024 సంపుటి : 06 సంచిక : 115 పేజీలు : 8 వెల : రూ 3-00

# సుప్రీంకోర్టులో ఏపీ రాజధాని కేసు విచారణ



ఢిల్లీ: ( విభారె) సుప్రీంకోర్టులో ఏపీ రాజధాని కేసు విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త ధర్మాసనం విచారణ చేపట్టారు. రాజధాని కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది.విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసిన సుప్రీం.. ఈ లోగా అన్ని పక్షాలు తమ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదన్న ఏపీ హైకోర్టు తీర్పుపై స్టే విధించాలని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. రద్దు చేసిన చట్టాలపై తీర్పు ఇవ్వడం సహేతుకం కాదని తెలిపింది. రాజ్యాంగం ప్రకారం మూడు వ్యవస్థలు తమ తమ అధికార పరిధుల్లో పని చేయాలి. శాసన, పాలన వ్యవస్థ అధికారాలలోకి న్యాయవ్యవస్థ చొరబడటం రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు విరుద్ధం" అని పిటిషన్‌లో ఏపీ ప్రభుత్వం తెలిపిన సంగతి తెలిసిందే ఏపీ సర్కార్ పిటిషన్‌లో ముఖ్యంశాలుతమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించుకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనంరాష్ట్ర ప్రభుత్వానికి తమ రాజధాని నిర్ణయించుకునే సంపూర్ణ అధికారం ఉందిఒకే రాజధాని ఉండాలని ఏపీ విభజన చట్టంలో లేనప్పటికీ, చట్టానికి తప్పుడు అర్థాలు చెప్తున్నారురాజధానిపై శివరామకృష్ణన్ కమిటీ నివేదిక, జీ ఎన్ రావు కమిటీ నివేదిక, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపు నివేదిక, హైపవర్డ్ కమిటీ నివేదికలను హైకోర్టు పట్టించుకోలేదురాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజధానిని కేవలం అమరావతిలోని కేంద్రీకృతం చేయకుండా, వికేంద్రీకరణ చేయాలని ఈ నివేదికలు సూచించాయి2014-19 మధ్య కేవలం అమరావతి ప్రాంతంలో 10 శాతం మౌలిక వసతుల పనులు మాత్రమే తాత్కాలికంగా జరిగాయిఅమరావతిలో రాజధాని నిర్మాణానికి 1,09,000 కోట్ల రూపాయలు అవసరంరాజధాని వికేంద్రీకరణ ఖర్చు కేవలం 2000 కోట్ల రూపాయలతో పూర్తిరైతులతో జరిగిన అభివృద్ధి ఒప్పందాల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదువికేంద్రీకరణ వల్ల అమరావతి అభివృద్ధి జరగదని భావించడంలో ఎలాంటి సహేతుకత లేదురైతుల ప్రయోజనాలన్నీ రక్షిస్తాంఅమరావతి శాసన రాజధానిగా కొనసాగుతుంది. ఆ మేరకు అక్కడ అభివృద్ధి జరుగుతుంది

# 24 గంటల్లో 602 కొత్త కేసులు..

భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. రోజురోజు కూ కొవిడ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. తాజాగా 24 గంటల వ్యవధిలో 600కు పైనే కొత్త కేసులు నమోద య్యాయి. కేంద్ర ఆరోగ్య మం త్రిత్వ శాఖ వెల్లడించిన వివ రాల ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో 602 కరోనా కేసులు బయటపడ్డాయి.తాజా కేసులతో కలిపి దేశంలో ప్రస్తుతం క్రియాశీల కేసుల సంఖ్య 4,440కి చేరింది. ఇక నిన్న ఒక్కరోజే 5 మరణాలు నమోదయ్యాయి. దీంతో కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 5,33,371కి పెరిగింది. దేశంలో ఇప్పటి వరకూ 4,44,77,272 మంది వైరస్ నుంచి కోలుకున్నారు.263కి చేరిన జేఎన్.1 కేసులు ఇదిలా ఉండగా..



భారత్‌లో కరోనా సబ్ వేరియంట్ జేఎన్.1 (ఏజె.1) చాపకిందనీరులా విస్తరిస్తోంది. దేశంలో ఈ తరహా కేసులు తాజాగా 200 దాటాయి. ఇప్పటి వరకూ జేఎన్.1 కేసులు 263కు చేరినట్లు ఇండియన్ సార్స్ కోవ్ 2 జెనోమిక్స్ కన్సార్టియం మంగళవారం వెల్లడించింది. పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్త వేరియంట్ విస్తరించిందని పేర్కొంది. ఇక ఈ తరహా కేసులు కేరళలోనే అత్యధికంగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో ఏకంగా 133 జేఎన్.1 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గోవాలో 51, గుజరాత్‌లో 34, ఢిల్లీలో 16, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 9, రాజస్థాన్‌లో 5, తమిళనాడులో 4, తెలంగాణలో 2, ఒడిశాలో 1 కేసు నమోదైనట్లు వెల్లడించింది. మొత్తం కేసుల్లో 239 కేసులు డిసెంబర్‌లో వెలుగు చూడగా.. 24 కేసులు నవంబర్ నెలలో బయటపడినట్లు ఇన్సాకాగ్ వివరించింది.

# తొలి దశలోనే ఆంధ్రప్రదేశ్‌కు ఎన్నికలు పూర్తి!



ఢిల్లీ/విజయవాడ,( విభారె) ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ క్రమంలో ఇప్పటికే ఈసీ బృందం రాష్ట్రంలో పర్యటించింది కూడా.మరిన్ని పర్యటనలు.. సంప్రదింపుల తర్వాతే షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. అయితే.. దేశ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగానే.. తొలి దశలోనే ఏపీ ఎన్నికలను ముగించేలా ఎన్నికల సంఘం ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సమాచారం.దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తొలి విడతలో ఏపీ అసెంబ్లీతో పాటు లోక్‌సభ స్థానాలకు, అలాగే తమిళనాడు లోక్‌సభ స్థానాలకు తొలి దశలోనే ఎన్నికలు పూర్తయ్యేలా ఏర్పాట్లు చేయాలని ఈసీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.జనవరి 7వ తేదీ నుంచి లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ కసరత్తులు మొదలుపెట్టనుంది. ముందుగా తమిళనాడు నుంచే తమ పర్యటనను ప్రారంభిం చనుంది. తమిళనాడులోని 39 లోక్‌సభ సీట్లకు.. అలాగే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉన్న 175 స్థానాలతో పాటు 25 లోక్‌సభ సీట్లకు తొలి దశలోనే ఎన్నికలు పూర్తి చేయాలనుకుంటోంది కేంద్ర ఎన్నికల సంఘం .గత ఎన్నికల సమయంలో.. అంటే 2019 ఎన్నికల సమ యంలో మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 11వ తేదీన ప్రారంభమై.. మే 19వ తేదీతో లోక్‌సభ/ పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. దీంతో 2024 ఎన్నికలను కూడా ఆరు లేదంటే ఏడు విడతల్లో నిర్వహించాలని ఈసీ అనుకుంటోంది.

# ఏపీలో కుట్రలు, కుతంత్రాలు జరగుతున్నాయి

**కుటుంబాలను రాజకీయాలకు వాడుకోబోతున్నారు**
**ఏపీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి**
**ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారే అవకాశాలు ఉంది**
**ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు**

అమరావతి,జనవరి3 : చాలారోజుల క్రితమే అన్న జగన్‌తో విభేదించి%ా% తెలంగాణలో పార్టీ పెట్టారు వైఎస్ షర్మిల. కొన్నాళ్లు అక్కడే రాజకీయాలు నడిపారు వైఎస్ షర్మిల. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ కండువాతో ఏపీవైపు దూసుకొస్తు న్నారు షర్మిల. ఇదే ఇప్పుడు ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. గతంలో అన్న వదిలిన బాణంగా ఇదే కాంగ్రెస్‌పై కయ్యానికి కాలుదువ్విన షర్మిల.. ఇప్పుడు అదే పార్టీని వేదికగా చేసుకుని అన్నపైకి దూసుకొస్తున్నా రా? అనే ముచ్చట రాజకీయంగా హాట్ టాపిక్ అవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నారు వైఎస్ షర్మిల. ఈనేపథ్యంలోనే డిసెంబర్ 4న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రెడీ అయ్యారు. కుటుంబసమేతంగా ఢిల్లీ వెళ్లిన షర్మిల.. కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. అనంతరం ఆమెకు ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగిస్తారని తెలుస్తోంది. షర్మిలతోపాటు ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కూడా హస్తం గూటికి చేరుతున్నారు. ఆయనతో పాటు వైసీపీ అసంతృప్త నేతలు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాల వేటలో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెడుతున్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. వారిలో కొందరు షర్మిల వెంట వచ్చేందుకు సిద్ధమవు తున్నారట. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీ యాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలో కాకినాడలో ఫించన్ పెంపు కార్యక్రమంలో సీఎం జగన్ తన సోదరి షర్మల కాంగ్రెస్



చేరికను ఉద్దేశిస్తూ పరోక్షంగా సంచలన కామెంట్స్ చేశారు.వైసీపీ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే.. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం జగన్. రాబోయే రోజుల్లో ఏపీలో కుట్రలు, కుతంత్రాలు జరగుతాయన్నారు జగన్. అంతేకాదు.. కుటుంబాలను అడ్డగోలుగా చీల్చి రాజకీయాలకు వాడుకోబోతున్నారంటూ మండిపడ్డారు. పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు.. కుటుంబాలను చీల్చుతారు.. అబద్దాలు చెబుతారు.. మోసాలు చేస్తారు.. ఏపీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలంటూ జగన్ పిలుపునిచ్చారు. ఇదంతా చూస్తుంటే రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాలు రసవత్తరంగాఇంతటి హీటుపుట్టించే రాజకీయాల వేళ.. ఆసక్తికర సన్నివే శం కూడా ఆవిష్కృతం కాబోతోంది ప్పుడు. త్వరలోనే జరగనున్న తన కుమారుడి పెళ్లికి సంబంధించి ఆహ్వానపత్రికతో .. అన్నయ్య జగన్ దగ్గరికి వెళ్లబోతున్నారు షర్మిల. చాలా రోజుల తర్వాత అన్నాచెల్లెలు కలువనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సోదరీసోదరుల మధ్య రాజకీయాలు చర్చకు వస్తాయా? కుటుంబవ్యవహారాల వరకే పరిమితమవుతారా? అనే చర్చ జరుగుతోంది.

# జిల్లాకు కొత్తగా 3,171. పెన్షన్లు : జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03 – పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ జిల్లాలో 2,24,228 పెన్షన్ దారులకు రూ. 66.64 కోట్ల లబ్ది చేకూరుస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పేద ప్రజల ఆర్థికాభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే వైయస్సార్ పెన్షన్ పథకం కింద జిల్లాలో 2,24,228 పెన్షన్ దారులకు రూ. 66.64 కోట్ల లబ్ది చేకూరుస్తున్నామన్నారు. ఈ జనవరి మాసం నుండి కొత్తగా 3,171 మంది పెన్షన్ దారులకు రూ. 95,13,000/-లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులకు ఇకపై ప్రతినెల రూ. 2,750 నుంచి రూ. 3వేల చొప్పున పెంచిన పెన్షన్ల లబ్ధిని అందజేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కొత్తగా 554 మంది పెన్షన్ దారులు , బనగానపల్లిలో 566 మంది పెన్షన్ దారులు , డోన్ లో 462 మంది పెన్షన్ దారులు , నందికొట్కూర్ లో 487 మంది పెన్షన్ దారులు. నంద్యాలలో 567 మంది పెన్షన్ దారులు, పాణ్యంలో 141 మంది పెన్షన్ దారులు. శ్రీశైలంలో 394 మంది పెన్షన్ దారులు, వెరసి మొత్తం 3,171 మంది నూతన పెన్షన్ దారులకు సంబంధించి రూ. 95.13 లక్షలు జనవరి మాసం నుండి అందజేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు .అనంతరం జిల్లా కలెక్టర్, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుడు హబీబుల్లా , మార్కెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి తదితరులు పెన్షన్ దారులకు మెగా చెక్ ను అందచేశారు.

# ఏపీ పశుసంవర్ధక సహాయకుల పోస్టుల రాత పరీక్ష ఆన్సర్ 'కీ' విడుదల

అమరావతి,జనవరి3 ఆంధ్రప్రదేశ్‌లో పశుసంవర్ధక సహాయకుల పోస్టుల నియామక పరీక్ష ప్రాథమిక కీ విడుదలైంది. కీపై అభ్యంతరాలను జనవరి 3వ తేదీలోగా తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ తెల్పింది. త్వరలో ఫలితాలు వెల్లడిస్తామని, ఫలితాలతో పాటు తుది కీ కూడా వెల్లడి చేస్తామని పేర్కొంది. పశుసంవర్ధక సహాయకుల పోస్టులకు డిసెంబర్ 31న పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. పశుసంవర్ధక సబార్డినేట్ సర్వీసులో రెగ్యులర్ ప్రాతిపదికన మొత్తం 1,896 యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్‌ఏ) పోస్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. రాత పరీక్షలో ప్రతిభకనబరచిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రాత పరీక్ష, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. గోపాలమిత్ర/ గోపాలమిత్ర సూపర్‌వైజర్‌గా పనిచేసిన అభ్యర్థులకు వెయిటేజీ ఉ ంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.22,460 నుంచి రూ.72,810 వరకు జీతంగా చెల్లిస్తారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్‌శాఖలో అదనంగా 26 డివిజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) పోస్టులను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం (జనవరి1) ఉత్తర్వులు జారీ చేసింది. 2020లో డిప్యూటీ డైరెక్టర్ కేడర్‌లో 51 డీడీఓ పోస్టులను ప్రభుత్వం సృష్టించింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్‌కు ఒకరు చొప్పున డీడీఓని నియమించింది. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 26కి పెంచడంతో, రెవెన్యూ డివిజన్ల సంఖ్య 77కి చేరింది. దీంతో కొత్తగా ఏర్పాటైన రెవెన్యూ డివిజన్లు పలాస, బొబ్బిలి, చీపురుపల్లి, చింతూరు, భీమునిపట్నం, తాడేపల్లిగూడెం, ఉయ్యూరు, తిరువూరు, నందిగామ, బాపట్ల, చీరాల, రేపల్లె, సత్తెనపల్లి, కనిగిరి, పత్తికొండ, ఆత్మకూరు, డోన్, గుంతకల్, పుట్టపర్తి, బద్వేల్, పులివెందుల, రాయచోటి, నగరి, పలమనేరు, కుప్పం, శ్రీకాళహస్తి కేంద్రాలకు డీడీఓ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్-2024) పరీక్ష అడ్మిట్ కార్డులు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది దాదాపు 8 లక్షలకు పైగా విద్యార్థులు గేట్ పరీక్ష రాయనున్నారు. ఫిబ్రవరి 3, 4, 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా వివిధ పరీక్ష కేంద్రాల్లో గేట్ పరీక్షలు జరగనున్నాయి.

# సంపాదకీయం

గురువారం 04-01-2024

## సౌత్ లో బలానికి కమల వ్యూహాలు

బీజేపీ అంటే ఉత్తరాది పార్టీ అనే ముద్ర పడిపోయింది. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే తేలింది. అందుకే, దక్షిణాది నుంచి పోటీ చేయాలనే ప్రతిపాదనకు ఆర్ఎస్ఎస్ కూడా అంగీకరించినట్టు చెబుతున్నారు. అందుకు తమిళనాడునే ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ కొత్త భవనంలో ప్రధాని మోదీ ఓ రాజదండాన్ని పట్టుకొచ్చి పెట్టారు. అది చోళరాజ వంశీయుల చరిత్రకు అద్దం పట్టే రాజదండం. వారణాసిలో తమిళ–కాశీ సంఘం ఉత్సవాలు జరిగాయి. మామూలుగా కాదు.. నెల రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని. వారణాసి.. ప్రస్తుతం ప్రధాని మోదీ నియోజకవర్గం. మొన్నామధ్య తమిళనాడులో పర్యటించిన హోంమంత్రి అమిత్ షా.. ఓ కీలక వ్యాఖ్య చేశారు. ఏదో ఒక రోజు భారత ప్రధానిగా తమిళుడిని చూడాలని ఉందని కామెంట్ చేశారు. ఇవన్నీ ఏం చెబుతున్నాయి? ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి? వీటన్నింటిని డీకోడ్ చేస్తే తేలేది ఒక్కేట. ఈసారి దక్షిణాది నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలనుకుంటున్నారని. దక్షిణాదిపై, అందులోనూ తమిళనాడుపై ప్రధాని మోదీ ఫోకస్ ఇప్పటిది కాదు.. కొన్నాళ్ల నుంచే ఉందని ఈ చర్యలన్నీ చెబుతున్నాయి. అంటే, చాలా ప్లాన్డ్‌గా తమిళనాడుకు సంబంధించిన వ్యవహారాలు చేస్తూ వస్తోంది బీజేపీ. ఈమధ్య తమిళనాడుకు ఎక్కువగా వస్తున్న ప్రధాని.. వీలైనప్పుడల్లా తమిళంలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. పైగా తమిళ ప్రధాని అనే అమిత్‌షా మాటలకు మరో అర్థాన్ని వెతుకుతున్నారు. మోదీ ఈసారి తమిళనాడు నుంచి పోటీ చేయబోతున్నారని, అక్కడ ఎంపీగా గెలిస్తే తమిళనాడు ఎంపీనే పీఎం అయినట్టు, తమిళుడే ప్రధాని అయ్యారనే ఫీలింగ్ ఉంటుందని చెబుతున్నారు. ఈ యాంగిల్ అసలు ఎవరూ ఊహించనిది కూడాసరే.. తమిళనాడు నుంచే పోటీ చేయాలనుకుంటే ఏ నియోజకవర్గం ఎంచుకుంటారు? రామేశ్వర క్షేత్రం ఉన్న రామనాథపురం నుంచి లోక్‌సభకు పోటీచేయొచ్చనేది బీజేపీలో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికే, కాశీ ఎంపీగా ఉన్నారు. కాశీ–రామేశ్వరం మధ్య ఎలాంటి బాండింగ్ ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే, ఈ నియోజకవర్గం ఎంచుకోబోతున్నారని చెబుతున్నారు. పైగా రామేశ్వరం నుంచి పోటీ చేస్తే బీజేపీకి మంచి జోష్ వస్తుంది. కాశీ–రామేశ్వరం, రాముడి సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. పైగా దక్షిణాదిన ఈ ప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. అయితే, రామనాథపురంలో ముస్లింలు ఎక్కువగా ఉంటారు. బీజేపీ అంతర్గతంగా చేసిన ఓ సర్వేలో.. రామనాథపురంలో బీజేపీకి ఆశించిన స్థాయిలో బలం లేదని తేలింది. మరీ ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీకి లీడర్‌షిప్ లేకపోవడం అతిపెద్ద సమస్యగా చెబుతున్నారు. పైగా రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన నేత ఎంపీగా ఉన్నారు. ఈ పార్టీకి డీఎంకే సపోర్ట్ చేస్తోంది. సో, రామనాథపురం అంత ఈజీ కాదన్న ప్రచారం జరుగుతోంది.రామేశ్వరం కాకపోయినా.. తమిళనాడులోనే మోదీకి మరో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి కన్యాకుమారి, మరొకటి కోయంబత్తూర్. ఆల్రెడీ.. కన్యాకుమారి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, కోయంబత్తూర్ ఎంపీ సీపీ రాధాకృష్ణన్ బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలే. 2019 ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను గెలిచింది బీజేపీ. దీంతో ఈ రెండిట్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తారనే రిపోర్ట్స్ అందాయి. దక్షిణాది అంటే తమిళనాడు ఒక్కటే కాదు.. మొత్తం ఐదు రాష్ట్రాలు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ కూడా ఉన్నాయి. తెలంగాణలో మోదీ పోటీ చేస్తే.. గెలవగలిగే స్థానాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ లాంటి స్థానాలున్నాయి. అయితే, ఈ లిస్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గం సికింద్రాబాద్ కూడా వినిపిస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే విశాఖపట్నం కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో పోటీ చేస్తే మోదీ గెలుపు ఖాయమే. కాకపోతే, పోటీ చేసేందుకు మరిన్ని ఆప్షన్స్ వెతుకుతున్నారు. కర్నాటకలో బీజేపీకి బలం ఉంది. ఈమధ్య జేడీఎస్‌తోనూ పొత్తు పెట్టుకుంది. కాకపోతే, గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత కర్నాటక నుంచి పోటీ చేయాలన్న ప్లాన్ మారిందని చెబుతున్నారు. ఇక మిగిలింది కేరళ మాత్రమే. బీజేపీ చేసిన సర్వేల్లో కేరళలో పోటీ అంత ఈజీ కాదని తేలింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటకలో గెలుపు సాధ్యమైనంత తేలిగ్గా కేరళలో ఉండదని చెబుతున్నారు. అందుకే, కేరళను ఇప్పుడప్పుడే టచ్ చేయకపోవచ్చంటున్నారు.ప్రధాని మోదీ దక్షిణాది నుంచి పోటీ ఎందుకు? సింపుల్.. వచ్చే ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లు సాధించాలనుకుంటోంది బీజేపీ. ఇది సాధ్యం కావాలంటే దక్షిణాదిన ఎక్కువ సీట్లు గెలవాల్సిందే. పైగా సౌత్‌లో బీజేపీ చాలా బలహీనంగా కనిపిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలదే బలం. కర్నాటకలో కాంగ్రెస్, కేరళలో లెఫ్ట్ బలంగా ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బలం ఎక్కువే. అంటే.. ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క స్టేట్‌లోనూ పట్టు చిక్కడం లేదు బీజేపీకి. అందుకే, ఈసారి దక్షిణాది నుంచే కనీసం వంద సీట్లు గెలవాలనే ప్లాన్‌లో ఉంది. ఒకవేళ, ఉత్తరాదిన సీట్లు తగ్గినా.. వాటిని సౌత్ స్టేట్స్ నుంచి కవర్ చేసుకోవచ్చనేది మరో ప్లాన్. 2019 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన 303 సీట్లలో.. దక్షిణాది నుంచి ఉన్నవి కేవలం 29 సీట్లు మాత్రమే.కర్నాటక తప్ప ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాలేదు. పైగా బీజేపీకి మిత్రులు దూరం అవుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే వెళ్లిపోయింది.

## జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన

### డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03:– . జగనన్న ఆరోగ్యసురక్ష కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పేర్కొన్నారు .జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ వైద్య శిబిరం బుధవారం దేవనగర్. ఎమ్ ఎస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లలో ప్రారంభించారు . ఓపీలు తీసుకున్న వారికి అన్ని రకాల ప్రాథమిక పరీక్షలతో పాటు ఉచితంగా వారికి కావాల్సిన మందులు పంపిణీ చేశారు. దేవనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో 453 మంది ఓపీలు తీసుకున్నారని ఎమ్ ఎస్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో 467 మంది ఓపీలు తీసుకున్నారని తెలిపారు . జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోమ శేఖర్ రెడ్డి. డాక్టర్లు సుమిత్ర. యస్వంత్. సాయి తేజేశ్వని. శ్రవంతి. మురళీ మనోహర్. చంద్రకాంత్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి .. సచివాలయ హెల్త్ సెక్రటరీలు . ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ గొంతు అణిచివేతకే బొజ్జా అరెస్ట్

### బొజ్జా అరెస్టుకు నిరసనగా నంద్యాల శ్రీనివాససెంటర్ లో రైతుల రాస్తారోకో



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03 – రాయలసీమ ఉద్యమనేత బొజ్జా దశరథరామిరెడ్డిని వెంటనే విడుదల చేయాలని, రాయలసీమ గొంతు అణిచివేతకే బొజ్జాను అరెస్ట్ చేశారని, బొజ్జా అరెస్టుకు నిరసనగా నంద్యాల శ్రీనివాససెంటర్ లో రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాగు, తాగునీరిచ్చి రాయలసీమ కరువు దూరం చేయాలని అడిగితే ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమన్నారు. బొజ్జాను భేషరతుగా విడుదల చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. రాయలసీమ కరువు,వలసల శాశ్వత పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయకుండా రాయలసీమ ప్రాంతానికి సాగు, త్రాగునీరు అందించి ఆదుకోవాలని పోరాడుతున్న రాయలసీమ ఉద్యమనేత బొజ్జా దశరథరామిరెడ్డిని అరెస్టు చేయడం అన్యాయమని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నించారు. బొజ్జా దశరథరామిరెడ్డి అరెస్టుకు నిరసనగా బుధవారం నంద్యాల శ్రీనివాససెంటర్ లో రాయలసీమ సాగునీటి సాధన సమితి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులు మానవహారంగా నిలిచి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వైఎన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శంకరయ్య, వైఎస్ఆర్ సిపి రైతు నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఇప్పల చిన్న తిరుపతి రెడ్డి, టిడిపి రైతు నాయకులు బాలీశ్వర్ రెడ్డి, రవిబాబు, గడివేముల మండల రైతు నాయకులు సంజీవరెడ్డి, పాణ్యం రైతు నాయకులు మురళీధర్ రెడ్డి, బండి ఆత్మకూరు మండల నాయకులు లాయర్ కృష్ణా రెడ్డి, మహానంది మండల నాయకులు, మున్సిపల్ కార్మికసంఘ నాయకులు షణ్ముఖరావు, జిల్లెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర సి.బెలగల్ మండలం పూర్తి.




విభారె న్యూస్ జనవరి 03 కోడుమూరు.వికసిత్ భారత్ సంకల్పయాత్ర కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కోకన్వీనర్ వేల్పులగోపాల్ మాట్లాడుతూ సి.బెలగల్ మండలం కే.శింగవరం కొత్తకోట గ్రామాలలో జరిగిన కార్యక్రమానికి సర్పంచులు శ్రీనివాసులు యండిఓ శ్రీనివాసులుకు సి.బెలగల్ మండలం చివరి గ్రామాలన్నీ సంపూర్ణంగా విజయవంతం ఆయన సందర్భంగా సన్మానించడం జరిగినది యంఈఓ ఆదంభాష అగ్రికల్చర్ సిద్దు హెల్త్ అసిస్టెంట్ శిల్ప టీబి లబ్ధిదారులకు కిట్లు పంపిణీ జాతీయ ఉపాధి పథకం అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మన్న రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా గ్రామ ప్రజలందరు వినియోగించుకోవాలి పాల్గొని మన భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రవేశపెట్టినటువంటి రైతులకు గరుడ డ్రాగన్ ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పనిచేసే విధానం రైతులు గరుడడ్రాగన్ ను వీక్షించిన అనంతరం అధికారులు వివరించడం అలాగే సేంద్రియ ఎరువులు అయుస్మాన్ భారత్ హెల్త్ కార్డులు ఇవ్వడం ఉజ్వలయోజన గరిబ్ కల్యాణ్ ప్రధాన మంత్రి అవాజ్ యోజన జన్ దన్ యోజన సురక్ష యోజన పథకలను సద్విని బంద్ చేసుకోవాలి బిజెపి ప్రేమ్ కుమార్ సి.బెలగల్ మండల అధ్యక్షులు దేవన్న మాజీ కార్యదర్శి పరశురామ్ దుర్గప్రసన్న రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 03 విభారె న్యూస్ :– ఆళ్లగడ్డ పట్టణంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఏ వెంకటరాముడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమిర్ భాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్ఎం ఇమామ్ హుస్సేన్ మరియు ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివా?లర్పించారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా ఉపాధి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని సావిత్రిబాయికి ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లీలావతి, స్వర్ణలత, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, మల్లేశ్వరమ్మ ,సుమ, గాయత్రి, లక్ష్మి, నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం

కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటున్నారు

పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలి

బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

ఎన్నికలకు సమాయత్తయ్యేలా బీజేపీ సమావేశాలు



అమరావతి,జనవరి3 :రాబోయే ఎన్నికలకు ఈ సమావేశం చివరిది.. ఎన్నికలకు సమాయత్తయ్యేలా సమావేశాలు ఉంటాయని తెలిపారు బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. విజయవాడలో బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ఇన్చార్జీల సమావేశం ప్రారంభం అయ్యింది.. ఈ కీలక సమావేశాల్లో మాట్లాడిన ఆమె.. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా రెపరెపలాడుతుంది.. కొన్ని చోట్ల అధికారం పంచుకుంటుంది అన్నారు. ఇక, ఏపీ చేసిన మేలు ప్రజలకు వివరించే బాధ్యత పదాధికారులదే అన్నారు. వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం అన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా ఇవి కేంద్ర పథకాలను ప్రజలు తెలుసుకుంటున్నారు. పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలి. రాష్ట్ర పరిస్థితులను మనం బేరీజు చేసుకోవాలి అన్నారు. ఇక, టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆ అప్పులను రూ. 12 లక్షల కోట్లకు పైగా తీసుకెళ్లి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేసిందని మండిపడ్డారు పురంధేశ్వరి.. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది. జగన్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం వెనుక ఒక స్కాం ఉందని ఆరోపించారు. డబ్బులు వేస్తూనే ప్రతి పథకంలో తమ వాటా ఉండే విధంగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు.. రైతాంగం నైరాశ్యంలో కూరుకుపోయింది. మొన్న తుఫాను దాటికి రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారు. రైతు పార్టీ అని చెప్పుకునే వైసీపీ రైతాంగానికి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, విశాఖలో మహిళపై పాశవికంగా అత్యాచారం చేయడం దుర్మార్గం అన్నారు పురంధేశ్వరి.. దిశ యాప్ ఉందని సీఎం గొప్పగా చెబుతున్నారు.. మహిళలు ఫోన్ ఊపుతూనే ఉన్నారే తప్ప మహిళలకు రక్షణ కొరవడిందని దుయ్యబట్టారు. ఇక, రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు రాలేదు. ఐదు లక్షల ఉద్యోగాలిస్తానని జగన్ హామీ ఇచ్చారు.. ఏమైంది ఆ మాట..? అని నిలదీశారు

## 3కోట్ల 62 లక్షల వ్యయంతో నూతన సబ్ స్టేషన్




నంద్యాల మా ప్రతినిధి జనవరి 03 – నంద్యాల పట్టణం ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానం సమీపంలో బుధవారం 3కోట్ల 62 లక్షల వ్యయంతో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి ప్రారంభించారు.ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల పట్టణంలోని పలు వార్డులలో తరచుగా తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలను అధిగమించి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల పట్టణ జనాభా పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సేవలను అందించేందుకు నూతనంగా 3కోట్ల 62లక్షల వ్యయంతో నూతన 33/11 కే సబ్ స్టేషన్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతా అమృతరాజ్, వార్డు కౌన్సిలర్ షేక్ సంజీదా, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎలక్ట్రికల్ ఎస్ ఈ, ఈఈ రమణారెడ్డి, ఏడీఏలు, ఏఈలు, జేఈలు, వైఎస్సార్సీపీ నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీగా తగ్గిన రబీ సాగు

ఏలూరు, జనవరి 3,రబీ సేద్యం కూడా తరుగులోనే ఉంది. డిసెంబర్ ఆఖరొచ్చినా సాగు సాగట్లేదు. ఇప్పటికి కావాల్సిన సాధారణ సాగు విస్తీర్ణంలో పదకొండు లక్షల ఎకరాలు తక్కువ నమోదైంది. వరి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, అన్నీ తక్కువే సాగయ్యాయి. కరువు, వర్షాభావం, డ్రైస్పెల్స్ మూలంగా ఈ తడవ ఖరీఫ్‌లో పాతిక లక్షల ఎకరాలు సేద్యం లేక బీడు పడ్డాయి. సాగైన పంటలూ దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో వచ్చిన మిచౌంగ్ తుపాను పండిన కాస్తంత పంటనూ ఊడ్చేసింది. ఖరీఫ్ నష్టాల నుంచి బయట పడేందుకు రైతాంగం రబీ పంటలపై ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత కారణంగా సాగుకు నీరివ్వబోమని చాలా చోట్ల ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలు వేయాలని సూచించింది. సబ్సిడీపై విత్తనాలిస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ రబీ సాగులో అంతగా పురోగతి లేదు.రాష్ట్రంలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 56 లక్షల ఎకరాలు కాగా డిసెంబర్ 27 వరకు 19 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. సీజన్ నార్మల్‌లో 34 శాతమే సాగు నమోదైంది. కాగా ఈపాటికి సాగు కావాల్సిన విస్తీర్ణం 30.87 లక్షల ఎకరాలు. ఆ ప్రకారం చూస్తే 62 శాతం పంటలు సాగయ్యాయి. కాగా నిరుడు ఇదే సమయానికి 26.50 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే ఈ మారు ఏడు లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. రబీలో ఆహార ధాన్యాలు ఎక్కువ వేస్తారు. వరి, శనగ, మినుము, మొక్కజొన్న, పెసర, జొన్న సాగు అధికం. ఈ పంటలు సైతం తగ్గాయి. వరి 15 శాతం, శనగలు 51 శాతం, మినుములు 44 శాతం, పెసలు 22 శాతం, మొక్కజొన్న 33 శాతం, జొన్నలు 52 శాతం సాగయ్యాయి. వాణిజ్యపంట పొగాకు ఈ తడవ కొంత వరకు బానే పడింది. ఇప్పటికి 92 శాతం వేశారు.రబీ కాలం అక్టోబర్ నుంచి మొదలైంది. ఇప్పటికి మూడు మాసాల సమయం పూర్తయింది. రబీ పంటలకు ఇదే అదను. సరిగ్గా ఇప్పుడే వర్షాభావం తిష్టవేసింది. మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రబీ పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తిరిగి విత్తుకోవాల్సి వచ్చింది. సాధారణంగా రబీ సాగులో సింహభాగం డిసెంబర్‌తోనే ముగుస్తుంది. వరి, మరికొన్ని పంటలు జనవరి, ఫిబ్రవరిలో సాగవుతాయి. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కేవలం వరి నాట్లు మాత్రమే మార్చి రెండవ వారం వరకు పడతాయి. ప్రస్తుతం నెలకొన్న ధోరణి చూస్తుంటే రబీలో సైతం సాధారణ సాగును చేరే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.

# విజయవాడలో ఉద్రిక్తత

విజయవాడ,బుధవారం నాడు విజయవాడలో రాష్ట్ర స్థాయి సాంప్రదాయ మత్స్యకార ప్రతినిధుల కీలక రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని అడ్డుకునేందుకు పోలీసులు రంగంలోకిదిగారు. విజయవాడలోని రాఘవయ్య పార్క్ ఎదురుగా ఎంబీ భవన్ లో సాంప్రదాయ మత్స్యకార ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం వేదిక వద్దకు పోలీసులు భారీగా చేరుకు న్నారు. మా సమస్యలపై చర్చించ డానికిరౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించుకోకూడదా అంటూ పోలీసులపై సాంప్రదాయ మత్స్యకార ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం అంటూ మండిపడుతున్నారు.

# కలెక్టరేట్ ముట్టడికి కదం తొక్కిన అంగన్వాడి కార్మికులు

## కార్మికులకు, పోలీసులకు మధ్య తోపులాట
## ఏఐటీయూసీ నాయకులు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03 – అంగన్వాడీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 22 రోజులుగా సమ్మె లో భాగంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు కలెక్టరేట్లకి పోలీసులను దాటుకొని చచ్చుకొని వెళ్లి బైఠాయించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి అధ్యక్షత వహించారు. అనంతరం డిఆర్ఓ పుల్లయ్య ఆందోళన దగ్గరికి వచ్చి కార్మికుల వినతిపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్మికులు ఆందోళన కొనసాగిస్తుంటే సమ్మెను తప్పుదోవ పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చూడడం తగదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గారు వేతనాలు పెంచాలని వారు






డిమాండ్ చేశారు.నాలుగున్నర సంవత్సరాలుగా ఆందోళన కొనసాగిస్తుంటే నిర్బంధాలతో పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాలను అణిచివేసిన చరిత్ర ముఖ్యమంత్రిదేన్నారు. అడిగే హామీలు అమలు చేయమంటే అడగని వాటికి సమాధానం చెబుతున్న మంత్రివర్గం వేతనాల పెంపు గ్రాడ్యుడిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సమ్మెను విచ్చినం చేయాలని అనేక కోణాల్లో ప్రయత్నాలు చేస్తుందని కార్మికుల ఆవేశాలకు లోను కావద్దని వారన్నారు. ఇప్పటికే కార్మికులు అనేక సమస్యలతో ఉద్యమిస్తున్నారని ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం కాకుండా ప్రభుత్వం చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. చలో విజయవాడకు పిలుపునివ్వకుండా సమస్య పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి హితవు పలికారు. అన్ని యాప్ల రద్దుచేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 11 డిమాండ్ను పరిష్కరించాలని వారు కోరారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తానని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమనికి మద్దతుగా సిపిఐ జిల్లా సహకయా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ పాల్గొన్నారు.కార్యక్రమంలో ఏఐటీసీ జిల్లా నాయకులు అబ్బాస్,శ్రీనివాసులు,కుళాయి స్వామి,రవి,ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు వసుంధర దేవి,చంద్రకళ, జూలేక,ఇందుమతి,తిరుపాలమ్మ, ఎస్తేర్,సీతాలక్ష్మి,సుమలత,కమలమ్మ, జయలక్ష్మి, సుశీలమ్మ, సువర్ణ,సులోచన తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరసన

## – మా డిమాండ్స్ తీర్చే వరకు ధర్నా విరమించం
## – ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుగ్గయ్య

ఏపి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన చేస్తామని, డిమాండ్స్ తీర్చే వరకు ధర్నా విరమించేది లేదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య పేర్కొన్నారు.నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులుప్రసాద్ తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ఔట్ సోర్సింగ్ లో పనిచేయుచున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ, కార్మికులను, డ్రైవర్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులను, పార్క్ వర్కర్లను, స్కూల్ స్వీపర్లను, టాయిలెట్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు ధరలకనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలివ్వాలని, పర్మినెంట్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల జిపిఎఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలు అంటూ ప్రభుత్వం వాయిదా వేయకుండా సత్వరం పరిష్కరించాలని, పర్మినెంట్ కార్మికులకు చెందిన 2021 నుంచి పెండింగ్లో ఉన్న డిఎ, సరెండర్ లీవ్స్ ఎంకాస్మెంట్ కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, జీవో నెంబర్ 30 సవరించి, నాటి కార్మిక శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగా స్కిల్డ్ సెమిస్కిల్ట్,





హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వర్కర్లలు విధుల్లో మరణిస్తే 30 లక్షల రూపాయలు, ప్రమాదాల బారిన పడితే 10 లక్షల రూపాయలు చెల్లించాలని, టైం స్కేల్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఆయా కార్పోరేషన్, మున్సిపాలిటీ, నగరపంచాయితీ జనాబాకు తగ్గట్టుగా మున్సిపల్ కార్మికులు పిహెచ్, నాన్ పిహెచ్ వర్కర్లను నియమించాలని, కోవిడ్ 19 విపత్తులో పారిశుద్ధ్య పనులకు తీసుకున్న కార్మికులను యధావిధిగా కొనసాగించి, సాంఘిక భద్రత కల్పించాలని, డ్రైవర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారికి స్కూలు స్వీపర్లకు, టాయిలెట్ వర్కర్లకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, కరోనా విపత్తులో మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యాభై లక్షల రూపాయలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలిచ్చి, సాంఘిక భద్రత కల్పించి అఫ్కాస్ లో చేర్చాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలాని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాసులు, భూమిని శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రంజిత్, కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి శివరాముడు, నాయకులు మస్తానయ్య, మద్దయ్య, లక్ష్మమ్మ మద్దిలేటి చిన్నమ్మ లలితమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి బుగ్గన మున్సిపల్ కార్మికులకు సానుకూల స్పందన



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– జనవరి 3 సిఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గల దీక్షా శిబిరంలో 9వ రోజు బుధవారం కొనసాగింది.రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఉదయం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న వాకింగ్ ట్రాక్ లో మార్నింగ్ వాక్ కు వచ్చిన సందర్భంగా దీక్షా శిబిరం దగ్గరకు వచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కోయిలకొండ నాగరాజు మున్సిపల్ కార్మికుల సమస్యలను మంత్రి కి



వివరించారు.మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరింపచేయాలని విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను చివరి సంవత్సరం లోనైనా ప్రభుత్వం అమలు చేస్తుందని,ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తుందని లేదా సమాన పనికి సమాన వేతనం అయినా ప్రకటిస్తుందని కార్మికులు ఎదురుచూశారని అయితే కార్మికుల ఆశలను ఈ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 2024 ఎన్నికలకు ముందు అయినా అమలు చేయకుండా గత టిడిపి ప్రభుత్వం లాగే ఇప్పటి వైసీపీ ప్రభుత్వం కూడా ఔట్సోర్సింగ్ కార్మికులకు శఠగోపం పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.సమస్యలపరిష్కారంకొరకు గత నాలుగు సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.కావున ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ గత్యంతరం లేని పరిస్థితులలో నిరవదిక సమ్మెకు పిలుపునిచ్చింది అన్నారు.కరోనా సమయంలో కూడా మున్సిపల్ కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రజల కోసం పనిచేశారన్నారు.అయినా వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేస్తున్నందున నిరవధిక సమ్మె తప్పడం లేదన్నారు సమ్మె వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.ప్రజలు కూడా మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెను సహృదయంతో అర్థం చేసుకొని మున్సిపల్ కార్మికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుళ్లాయప్ప,పెద్ద ఎల్లయ్య, గోవిందు,దేవదానం, ఏసు,ఆవులయ్య, హైమారావు, రామాం జి,వెంకట లక్ష్మమ్మ, రంగనాయకులమ్మ,అంజనమ్మ లలితమ్మ,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన మోదీ, జగన్ లు.

విభారె న్యూస్ జనవరి 03 కర్నూలు (జిల్లా ప్రతినిధి). గత ఎన్నికల ముందు ప్రధాని నరేంద్ర మోడీ తిరుమల వెంకటేశ్వర స్వామి సాక్షిగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని హామీ ఇచ్చారని, అలాగే జగన్మోహన్ రెడ్డి వైసీపీ అధికారంలోనికి వస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధించుకు వస్తానని రాష్ట్ర ప్రజలను ఇద్దరూ మోసం చేశారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలి విమర్శించారు.బుధవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మస్తాన్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు దశ దిశ ఇవ్వడానికి వచ్చామని. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందని, రాష్ట్రాన్ని అప్పుల మయంగా చేశారని, దాదాపు 5 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారని, రాష్ట్ర ప్రజలను వంచించారని, మోసం చేశారని, అహంకారపూరిత పాలన వల్ల ఆంధ్ర రాష్ట్ర పరువుని, గౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన దౌర్భాగ్య పాలకులు అని, రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ప్రాజెక్టు అపర సంజీవని అయిన దాదాపు రెండున్నర కోట్ల మందికి సాగునీరు, తాగునీరు ఇచ్చే జాతీయ ప్రాజెక్టుగా పరిగణించిన ప్రాజెక్టు ఈ రోజు కమిషన్ల కక్కుర్తితో పూర్తి కావడం లేదని, ఆనాటి సీఎం చంద్రబాబు కాలంలో మూడు నెలల్లో పూర్తి చేస్తామని ఇంతవరకు ఆ ప్రాజెక్టు పూర్తి కాలేదని,జగన్, నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయ్యప్ప మాల వేసుకుని 2019 డిసెంబర్ 30న సీఎం జగన్ చేత ప్రారంభోత్సవం చేస్తామని హామీ ఇచ్చారని





ఈరోజుకు కూడా పూర్తి కాలేదని ప్రాజెక్టుకు కాంట్రాక్టర్లు మారారు కానీ, ప్రాజెక్టు పూర్తి కాలేదని ప్రాజెక్టు పేరుతో కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని, రాష్ట్రానికి వరగ పెట్టింది ఏమీ లేదని, రాజధాని ఎక్కడని మిగతా రాష్ట్రాల వారు అడుగుతుంటే నేటి పాలకులు సమాధానం చెప్ప లేకున్నారని, 33 వేల ఎకరాల అమరావతి రాజధాని అసెంబ్లీ సాక్షిగా 2 పార్టీలు సమర్థించాయని, ఈరోజు మూడు రాజధానుల మాట మారుస్తున్నారని, ప్రజలను మోసం చేస్తున్నాడని హైకోర్టు కర్నూల్లో ఏర్పాటు చేస్తామని వాటిని కాంగ్రెస్ పార్టీ స్వాగతించిందని ఎక్కడ హైకోర్టు అని జగన్మోహన్ రెడ్డి కి మీ ద్వారా ప్రశ్నిస్తున్నామని, హైకోర్టు పేరుతో రాయలసీమ ప్రజలను మోసం చేశారని అమరావతి రాజధాని తాడేపల్లిలో ప్యాలెస్ కట్టుకుంటున్నాడని 33 వేల ఎకరాలకి కట్టుబడి ఉన్నానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని, విశాఖపట్నం భీమిలి ప్రాంతం అటవీ సంపద అయిన కొండ ప్రాంతాన్ని పెసలించి అందమైన భవంతిని నిర్మించుకుంటున్నాడని ప్రకృతికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించాడు.ఈ విధంగా ఈ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశాడని, నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ప్రతి బిల్లుకు కళ్ళు మూసుకొని బాబు, జగన్ లు వారి ఎంపీలు ఎమ్మెల్యేల ద్వారా మద్దతు తెలుపుతారని, మా యువ నాయకులు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని అధికారంలోనికి వస్తే మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదా ఫైలు పైన సంతకం పెట్టి తెలుగు గడ్డమీద కాలు మోపుతానని కర్నూలు బహిరంగ సభలో హామీ ఇచ్చాడని గత ఎన్నికల ముందు జగన్ మా పార్టీని గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తానని ప్రగల్బాలు పలికి ఇతని తలను మోడీ కాళ్ల దగ్గర పెట్టాడని, ఆంధ్రప్రదేశ్ లో ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టాడని రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా సంక్షేమం జరగాలన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ జెండాలు భుజాన వేసుకొని ప్రజా సమస్యలపై పోరాడు తున్నారని, ప్రతిపక్షంలో ఉన్న పార్టీ చేయని పోరాటం కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్నాయని, మేధావులందరూ దేశంలో లౌకిక వాదం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, అసెంబ్లీ జిల్లా, స్థాయిలో నూతన నాయకత్వాన్ని స్వాగతిస్తున్నామని, జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పులు చేయడం విడ్డూరంగా ఉందని ఒక ప్రాంతంలో చెల్లదనుకున్న రూపాయిని మరో ప్రాంతంలో చెల్లుతుందని జగన్ మోహన్ రెడ్డి నమ్ముతున్నాడని చెప్పకనే ఓటమి అంగీకరిస్తున్నాడని అభివృద్ధి చెందాలంటే, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుపడితే మనం ముందు తరాల భవిష్యత్తు బాగుపడాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మస్తాన్ వలి అభిప్రాయపడ్డారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు ఆనందంగా ఉండాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ రావాలని (ఇందిరమ్మ పాలన) కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కో ఆర్డినేషన్ కమిటీ మరియు జిల్లా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు అధ్యక్షతన జరిగినసమావేశమునకు ముఖ్యఅతిథిగా పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి ముఖ్యఅతిథిగా హాజరయి నియోజకవర్గాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

## 4వ తేదీ గురువారం అష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు.



విభారె న్యూస్ జనవరి 03 కర్నూలు (జిల్లా ప్రతినిధి). 04-01-2024వ తేదీన శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు గురువారం అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రధాన అనగాష్టమి వ్రతం నిర్వహిం చబడును ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుందిఉద్యోగము , వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి,విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొరిగిపోయి,సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది. అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి దత్త ఫలం భక్తాదులు కట్టుకొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహమును పొందగలరని కోరుకుంటున్నాము.ప్రధాన అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సాము హికంగా -300/-సంకల్పం -116/-దత్త హోమంప్రధానం గా:3500/- హోమ సంకల్పం:116/- వివరములకుసంప్రదించగలరు 9440533 770దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు: 8896123777.

## మాట ఇచ్చాడంటే.. చేస్తాడు అంతే జగనన్న..

**ఇకపై ప్రతినెల 3000 రూపాయలు పింఛన్ పంపిణీ జగనన్నకు. బాలనాగిరెడ్డికు. థాంక్యూ.. వైసిపి నాయకులు బోయ అల్లయ్య**



పెద్దకడబూరు జనవరి 03 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధిలో కంబాలదిన్నె గ్రామంలో బుధవారం వైఎస్ ఆర్సిపి యువ నాయకులు. బోయ ఆల్లయ్య. విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా.. మన రాష్ట్రం లో..మన జగనన్న.. ప్రతి అవ్వ తాతకు.. ప్రతి అక్క చెల్లెమ్మకు.. ఏకంగా మూడు వేల రూపాయలు పింఛన్ చేయడం చాలా చాలా సంతోషకరమైన విషయం. రాష్ట్రంలో జగనన్నని. మంత్రాలయంలో బాలనాగరెడ్డిని.. మేము ఇక జన్మలో మర్చిపో... ప్రతి నిమిషం వీళ్ళిద్దరూ.. ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎలా ఆదుకోవాలని. ఆలోచిస్తూ ప్రతి సంక్షేమ ఫలాలు అందిస్తూ.. మా మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారు.. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ. తన జీవితం ప్రజాసేవకు అంకితం చేసిన బాలనాగి రెడ్డి గారికి.. మళ్లీ నాలుగోసారి ఎమ్మెల్యేగా. కచ్చితంగా అవుతాడు.. మా ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి గారు వెంట జగనన్న వెంట . ప్రతి నిరుపేద కుటుంబాలు ఉన్నాయి.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం.. 3000 రూపాయలు పింఛను అందించినందుకు సీఎం జగనన్నకు.. మా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి గారికి.. అవ్వ తాతలు అక్క చెల్లెమ్మ.అందరూ తరపున... థాంక్యూ సీఎం జగనన్న. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

## టెన్త్ ఉత్తీర్ణత శాతం పెంచండి: డీఈఓ రంగారెడ్డి



పెద్దకడబూరు జనవరి 03:౧ (విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని ఉన్న జెడ్పీ, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలలో ఈ ఏడాది టెన్త్ ఉత్తీర్ణత శాతం పెంచాలని డీఈఓ రంగారెడ్డి ఎంఈఓలు సువర్ణల సునియం, రామ్మూర్తిలను ఆదేశించారు. బుధవారం పెద్దకడబూరులోని కేజీబీవీని అకస్మికంగా తనిఖీ చేశారు. గత ఏడాది పెద్దకడబూరు మండలంలోని టెన్త్ ఉత్తీర్ణత శాతం ఆశాజనకంగా లేదని, ఈ ఏడాది టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతి పాఠశాలలో వంద శాతం సాధించేలా చూడాలన్నారు.

## ఘనంగా క్రాంతి జ్యోతి శ్రీమతి సావిత్రిబాయి పూలే 193వ జయంతి. - ఎస్ఎఫ్ఐ..



విభారె న్యూస్ జనవరి 03 ఎమ్మిగనూరు.క్రాంతి జ్యోతి శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి నాగమణి మేడం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రావడం జరిగింది. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశం లోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా మహిళలు చదువుల కోసం సామాజిక రాజకీయ ఆర్థిక సాధికారత సాధిస్తారని వారి వారి హక్కులను స్వేచ్ఛా వాతావరణం లో ఉండడానికి కావాల్సిన పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించాలని గొంతెత్తి పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు.సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయాగాన్ అనే గ్రామంలో జన్మించింది అని ఆమె 9వ ఏటా 12 ఏళ్ల జ్యోతిరావు పూలేకు ఇచ్చి వివాహం చేయడం జరిగిందని అప్పటివరకు నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు కావడం జరిగిందని భర్త ప్రోత్సాహంతోనే అక్షర అభ్యాసనం చేసి విద్యావంతురాలు అయింది అని తెలియజేయడం జరిగింది. 1848లో భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది.ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు.దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం,అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు.పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం, గుర్తింపు లభించాయి.ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంత మంది పుస్తకాలు సేకరించారు.మోరో విఠల్, వాల్వేకర్,దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు.1851లో మరల పాఠశాల ప్రారంభించారు.బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసిందని తెలియజేయడం జరిగింది. అలాగే స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా ఇదేనా అభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. ఎప్పుడో 18 వ శతాబ్దంలో సావిత్రిబాయి పూలే చేసిన పోరాటాల ఫలితంగా ఈ రోజు రాజ్యాంగంలో మహిళలకు కనీసం హక్కులైన పొందుపరిచారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు రాము కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## భాష్యం స్కూల్లో అట్టహాసంగా స్పోర్ట్స్ కార్నివాల్ వేడుకలు ప్రారంభం..





విభారె న్యూస్ జనవరి 03 ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జనవరి 26 రిపబ్లిక్ డే వేడుకలు పురస్కరించుకొని బుధవారము ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యం లో స్పోర్ట్స్ కార్నివాల్ వేడుకలు అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. ముందుగా ప్రిన్సిపల్ మాచాని కవిత క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ మీటీని ప్రారంభించారు. విద్యార్థులు కాగడ ర్యాలీని చేపట్టి,విద్యార్థులు మార్చి ఫాస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాచాని కవిత మాట్లాడుతూ ఈ నెల 26 వ తేది రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని వారం రోజులు పాటు స్పోర్ట్స్ కార్నివాల్ మీట్ ఉంటుందని చెప్పారు. ప్రతిరోజు విద్యార్థులకు ఆటలు ఫోటోలు నిర్వహించి రిపబ్లిక్ డే రోజు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు ఆరోగ్యానికి మానసికల్లాసానికి ఎంతో దోహద్పడుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చాంప్స్ ఇంచార్జ్ అనురాధ, అధ్యాపక అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పెన్షన్లు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 03-. వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు ఉత్సవాలు ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు ,వికలాంగులు వితంతువులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు మత్స్యకారులు మరియు డప్పు కళాకారులు మొదలైన వారికి ప్రతినెల ఇచ్చే సామాజిక పింఛన్ కానుక ను విడుదలవారీగా 2000 నుంచి 3000 రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ఈనెల 1వ తేదీ నుండి 3000 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు . బుధవారం మున్సిపల్ కార్యాలయం యందు ఏర్పాటు చేసిన పింఛన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వము తన మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసిందని ఇటువంటి కుల మత వర్గ వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకాన్ని అందజేసిందని తెలియజేశారు. నంద్యాల పట్టణంలో కొత్తగా మంజూరైనటువంటి 329 పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మూడు వేల రూపాయల పెన్షన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మాబున్నిసా మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి. డీఈలు జయబారత్ రెడ్డి. మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహా మూర్తి. ఆర్ ఓ వెంకట కృష్ణ. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి , వైస్ చైర్ పర్సన్ లు శ్రీధర్ పాంశావళి , వార్డు కౌన్సిలర్లు , పింఛన్ మంజూరు అయినటువంటి లబ్ధిదారులు, సంక్షేమ కార్యదర్శులు పాల్గొన్నారు .

## గురువారము అష్టమి సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో కాలభైరవ హోమం..



విభారె న్యూస్ జనవరి 03 కర్నూలు (జిల్లా ప్రతి నిధి). శ్రీ కాలభైరవ హోమం (04-01-2024, గురువారము బహుళ అష్టమి పురస్కరించుకొని ప్రదోషకాల మునందు(5-45 నిమిషములకు) శ్రీ కాలభైరవ స్వామి అనుగ్రహం కొరకు కాలభైరవ హోమం నిర్వహించబడును.కోర్టు సమస్యలు, నరదృష్టి, శత్రు దృష్టి, భూ సంబంధిత వివాదములు, బాలారిష్ట దోషములు ,మానసిక సమస్యలు,గృహ సమస్యలు అన్నింటికీ ఈ కాలభైరవహోమంచేసుకోవడంద్వారాసత్ఫలితాన్ని పొందవచ్చును.శ్రీ కాలభైరవ హోమం కొరకు సంప్రదిం చగలరు -8919495919ప్రధానంగా హోమరసుము- 3,500 సంకల్పం-116దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్:8896123777.

## పద్మశాలి సంఘం వారికి శ్రీముఖం అందజేత



శ్రీముఖం అందజేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 03 విభారె న్యూస్ :- శ్రీ అహోబిలం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో మార్చి బ్రహ్మోత్సవం లో జరుగే స్వామి కళ్యాణోత్సవాలకు పద్మశాలి సంఘం వారిచే ఎన్నుకోబడిన సంఘ సభ్యులైన ఇద్దరు దంపతులు ఉభయదారులుగా వ్యహరిస్తారు. ఈ సందర్భంగా వారిని ఉభయదారులుగా వ్యహరించమని శ్రీ అహోబిలం దేవాలయ పరంపర ధర్మకర్తయగు అహోబిల మఠం పీఠాధిపతి సమక్షంలో ఆలయ ముద్రకర్త వేనుగోపాలాచార్యులు అనాదిగా అహోబిలం దేవాలయం లో కొనసాగుతూ వస్తున్న సంప్రదాయం ప్రకారం పద్మశాలి సంఘం వారికి శ్రీముఖం అందజేశారు. మార్చి నెల 22.03.2024న ఎగువఅహోబిలం, 23.03.2024 న దిగువ అహోబిలం బ్రహ్మోత్సవం లో భాగంగా జరిగే కల్యాణోత్సవం లో పద్మశాలి సంఘం వారిని ఉభయదారులుగా వ్యవహరించ నున్నారు. శ్రీ సందర్భంగా ముద్రకర్త వేణుగోపాలాచార్యులు జిపిఏఎస్. సంపత్ ఆద్వర్యంలో వారికి శ్రీముఖం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అహోబిల పద్మశాలీయ సంఘనీ గౌరవ అధ్యక్షులు బర్రెనీకల నీలకంటేశ్వరనీ, అధ్యక్షులు పబ్బు తులసి కృష్ణ , ప్రధాన కార్యదర్శి కోటా రామయ్య, ఉపాధ్యక్షులు కట్టా రామకృష్ణ , ఉపాధ్యక్షులు సేపూరి మద్దిలేటి, కోశాధికారి సేపూరి సుబ్బరామయ్య , సహాయ కోశాధికారి గాజుల రామలింగేశ్వరం, కార్యదర్శి అవ్వరు మల్లికార్జున, సంఘ సభ్యులు గాజుల రామలింగేశ్వర్, చుప్పల రెడ్డయ్య, చింతలపల్లె ముని రామకృష్ణ, బాకా నరసయ్య, మేనేజర్ బిజ్జా శివ, ఉప్పల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 50 వ రోజు అన్న ప్రసాద వితరణ..

విభారె న్యూస్ జనవరి 03 ఎమ్మిగనూరు.శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 50 వరోజు 03- 01- 2024 బుధవారం దాతలు ఎమ్మిగనూరు వాస్తవ్యులుగడిగే మీనాక్షి కుటుంబ సభ్యుల సేవ బండ గోపాల్ శ్రీమతి భాగ్యమ్మ కే.శంకర్ రెడ్డి శ్రీమతి చరిత ఎన్.శివశంకర్ రెడ్డి శ్రీమతి ఈరమ్మ జానా రమేష్ శ్రీమతి లక్ష్మిగాండ్ల చిన్న నరసప్ప శ్రీమతి లక్ష్మీదేవి నందవరం ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేసినారు.వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి.కృపా కటాక్షములు ఉండాలని,ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనిస్వామి వారిని ప్రార్థిస్తూఆలయంలో అన్నదానం పెట్టదలచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేయించుకోగలరు..అదేవిధంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని, స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని కోరుతున్నాము..ఇట్లు - ఆలయ కమిటీ సెల్:99 5180 1818.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190